మోహన రాగం  మిశ్రచాపు తాళం

పల్లవి
ఈ సంశయము వారింపవే పరమేశ నన్ను మన్నింపవే

అనుపల్లవి
శ్రీ సదాశివ ప్రశ్నవేసెద వివరించు-వాసుదేవతత్వము
మహత్త్యము-భాసమానవిలాస- నే నిదె
నీ సత్కృపావలోకనమున నీ సమయమున
దెలియవలసినదే సమస్తమిదే ప్రశస్తము

చరణం-౧
జ్ఞాన విజ్ఞాననిశ్చల భక్తివైరాగ్యానందములకు
నిధానమై విన్న వెన్నవలెమృదువై అసమానమై నుతిగన్న
మార్గము మిన్నయైన బహుగోప్యతరమైన- యనూనముగ సెలవిమ్ము
చంచల లేనితంబినులకును నే నీదాన దానవవైరి మ్రొక్కెద

చరణం-౨
ఈ వాక్యములకర్థ మీవుగాకితరులు
భావించిపలుక నేర్పరులెవరు లేరు (సంశయములేదు)
దేవుడవై చెలువు మీరు నిన్ను జేరు ధీరాత్ములు గోరి
కోర్కెలీడేరు -ఈ వసుధ శేషశైలాధిపుడై వెలుగు
రాఘవు చరితము సుధావర్షమై
చెవులపండుగ గావించు సేవించు జనులకు